పురంధేశ్వరిని కలిసి బీజేపీ నాయకులు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ఒంగోలులో జరుగు బిజెపి కార్యవర్గ సమావేశమునకు దోర్నాల బిజెపి మండల కన్వీనర్ సూరవరం గండి వీరారెడ్డి ఆధ్వర్యంలో గురువారం కార్యవర్గ సమావేశానికి బయలుదేరి వెళ్లారు. దీంతో మాజీ మంత్రి దగ్గుపాటి పురందేశ్వరికి పుష్పగుచుమిచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా మండలం లోని పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొచ్చు మల్లారెడ్డి, సింగ ప్రసాద్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం, బాపట్ల జిల్లాలు

వైవీని కలిసిన 'జంకె'

విశాలాంధ్ర-మార్కాపురం : రాష్ట్ర వైసీపీ అగ్ర నాయకులు, టీడీడీ దేవస్థానం పాలకమండలి చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని గురువారం సాయంత్రం అమరావతి లోని వారి కార్యాలయంలో జిల్లా వైసీపీ అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి మార్యాద పూర్వకంగా కలసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని వైవి సుబ్బారెడ్డి జంకె వెంకటరెడ్డికి సూచించారు.

స్పోర్ట్స్ మీట్‌లో కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని కదిరి వెంకటనరసయ్య నగర్‌లో ఉన్న కదిరిబాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు గురువారం బాపట్ల వ్యవసాయ కళాశాలలో మొదటి విడతగా జరుగుతున్న ఇంటర్ కాలేజీ స్పోర్ట్స్ మీట్‌లో కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థినిలు మంచి ప్రతిభ కనపరిచారని కళాశాల కరస్పాండెంట్ కదిరి పార్థసారథి తెలిపారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలతో పాటు రాష్ట్రంలో ఉన్న అన్ని వ్యవసాయ కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ అజెండా

ఎమ్మెల్యే అన్నా రాంబాబు

విశాలాంధ్ర-గిద్దలూరు : గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే గడప -గడపకు మన ప్రభుత్వం ప్రధాన అజెండా అని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. గురువారం గిద్దలూరు మండలంలోని సంజీవరాయనిపేట సచివాలయం పరిధిలోని దంతెరపల్లి గ్రామంలో నిర్వహించిన 76వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అన్నా రాంబాబు పాల్గొన్నారు. అన్నాకు వైసీపీ నాయకులు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని ప్రతి గడప - గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించడంతో పాటు స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులకు పరిష్కరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ గత రోజుల్లో గ్రామాల పర్యటనలో పలు రకాల అర్జీలు అధికంగా వచ్చేవని, ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ అమలు చేయని పథకాలు నేడు అమలు చేస్తున్నారన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి వలంటీర్ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత జగనన్నకె దక్కిందన్నారు. కావున మరోసారి జగనన్నను ముఖ్య మంత్రిగా చూసుకోవాలంటే మీ ఆశీర్వాదాలు అందించాలన్నారు. నవరత్నాల పథకాలతో పాటు మరిన్ని పథకాలను అమ్మఒడి, వైఎస్సార్ పింఛన్ కానుక, చేయుత, ఆసరా, ఆరోగ్యశ్రీ, వాహనమిత్ర, విద్యా దీవెన, వసతి దీవెనతో పాటు పేదలందరికి ఇల్లు వంటి సంక్షేమ పథకాలను అమలు చేసి పేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ముందుగా ఎమ్మెల్యే అన్నాను పలువురు నాయకులు, ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపీ ముఖ్య నేతలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

పడిపోయిన పురాతన జువిచెట్టు

తీవ్రంగా గాయపడిన వ్యక్తి

విశాలాంధ్ర-పామూరు : పురాతన జువి చెట్టు ఉన్నట్లుండి వేళ్ళతో కూడా పెకిలించినట్లు పడిపోవడంతో ఒక వ్యక్తి అపస్మారక స్థితిలోకి వెళ్లిన సంఘటన గురువారం మండలము లోని లక్ష్మీ నరసాపురం ఆర్ అండ్ బి మెయిన్ రోడ్డు పైన జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం లక్ష్మీ నరసాపురం ఆర్ అండ్ బి మెయిన్ రోడ్డు పక్కన ఉన్న పురాతన జువి చెట్టు పక్కన సత్రం కూడా ఉండేది. ఒకప్పుడు బాటసారులకు ప్రయాణికులకు నీడనిచ్చే చెట్టు. కొంత కాలం నుంచి ఆ చెట్టు పక్కన కాలువ కట్టపై మాధవ అనే వ్యక్తి మంగలి షాపు నిర్వహిస్తున్నాడు. చెట్టు ఒక్కసారిగా వేళ్ళతో సహా మంగలి షాప్ బంకుపై పడింది. లోపల ఉన్న మాధవ బంకులో చిక్కుకు పోయాడు. స్థానికులు చెట్టు కొమ్మలను తొలగించి మాధవన రక్షించారు. అపస్మారక స్థితిలో ఉన్న మాధవను 108లో మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలించారు.

'చెత్త' ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెపుతారు

గిద్దలూరు టీడీపీ ఇన్‌చార్జి ముత్తుముల

విశాలాంధ్ర-కొమరోలు : ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా 6వ రోజు గిద్దలూరు టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి కొమరోలు మండలంలోని రాజుపాలెం పంచాయతీలోని రౌతుపల్లె గ్రామంలో పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని వ్రాతపూర్వకంగా నమోదు చేసుకున్నారు. రాష్ట్రంలో జగన్ మోసపురెడ్డి పాలనలో పేద, బడుగు బలహీన వర్గాలకు జరుగుతున్న అన్యాయాలను ప్రజలకు వివరించారు. వైసీపీ పాలనలో ధరలు ఆకాశాన్ని అంటాయని, పెరిగిన ధరలతో పేదల బతుకులు అదో పాతాళానికి వెళ్ళాయని అన్నారు. నాడు తెలుగుదేశం హయాంలో అన్నీ వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని అందించటం జరిగిందని, ఏ ఒక్క రోజు ధరలను పెంచలేదని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించటం జరిగిందని గుర్తు చేశారు. నేడు నవరత్నాల పేరుతో సంక్షేమం చేస్తున్నామని చెప్పి, పేదల నెత్తిన ఆర్థిక భారం మోపటం ప్రజా సంక్షేమం ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఇసుక, సిమెంట్ ధరలను వంద రెట్లు పెంచి కార్మికులను రోడ్డు పాలు చేశారని, నిత్యావసరాలు, వంట గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటాయని అన్నారు. పెంచిన ధరలతో వచ్చే ఆదాయం సరిపోక, చెత్త పై కూడా పన్ను వేసిన చెత్త ప్రభుత్వం వైకాపా అని, వీరి అధికార దాహానికి రాష్ట్రంలోని ప్రజలంతా ఆర్థికంగా నష్టపోయారని రాష్ట్రంలో దోపిడీలతో జేబులు నింపుకొనే వైకాపా ప్రభుత్వాన్ని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించి ఇంటికి సాగ నంపటం ఖాయమన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం ఘన విజయం తథ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు మాజీ ఎంపీటీసీ గోడి ఓబుల్‌రెడ్డి, బూత్ కన్వీనర్లు ఎర్రిబోయిన సుబ్బయ్య, మద్దిబోయిన గురువయ్య, శీలం ప్రభాకర్‌రెడ్డి, మారంరెడ్డి గురువారెడ్డి, గోర వెంకట చెన్నయ్య, షేక్ కాశీమియా, తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తాం

ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పద్మ జనార్దన్‌రెడ్డి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : రాష్ట్రంలో పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా మరియు పారిశ్రామిక రంగాల సంతృప్తి కార్య క్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ పద్మ జనార్దన్‌రెడ్డి స్థానిక గుళ్ళాపల్లి గ్రోత్ సెంటర్ లోని జ్యోతి గ్రానైట్, జ్యోతి క్వార్ట్ సర్ఫేసెస్ పరిశ్రమలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా జ్యోతి గ్రానైట్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎమ్ శివరామ్ సాదరంగా స్వాగతం పలికారు. జ్యోతి గ్రానైట్స్ మేనేజింగ్ డైరెక్టర్, ఏ.పి.ఛాంబర్ ఆఫ్ కామర్స్ డైరెక్టర్ శిద్దా సుధీర్ కుమార్‌తో కలసి సి.ఎమ్.డి.పద్మ జనార్దన్‌రెడ్డి జ్యోతి గ్రానైట్, జ్యోతి క్వార్ట్ పరిశ్రమలో విద్యుత్ సరఫరా నాణ్యత విభాగాలు పరిశీలించి సంతృప్తి వ్యక్త పరిచారు. విద్యుత్ పరికరాల నిర్వహణ, భద్రత వ్యవస్థ, సేఫ్టీ ఏర్పాట్ల పట్ల జ్యోతి గ్రానైట్ చేపట్టిన ఏర్పాట్లు నిశితంగా పరిశీలించి జ్యోతి గ్రానైట్ పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ శిద్దా సుధీర్ కుమార్ మరియు సి.ఓ.ఓ.శివరామ్‌ను పద్మ జనార్దన్‌రెడ్డి అభినందించారు. అనంతరం శిద్దా సుదీర్ కుమార్‌తో కలసి పద్మ జనార్దన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సూచనల మేరకు పరిశ్రమలకు నాణ్యమైన 24/7 విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి సాధించడానికి పరిశ్రమలకు నాణ్యమైన, సురక్షితమైన విద్యుత్ సరఫరా ముఖ్యమని సి.ఎమ్.డి తెలిపారు. విద్యుత్ సరఫరా లోటుపాట్లు, పారిశ్రామిక వేత్తల నుండి విలువైన సూచనలు, సలహాలు నిమిత్తం ముఖ్యమంత్రి సూచనల మేరకు మీట్ ది కస్టమర్ కార్యక్రమంలో భాగంగా గుళ్ళాపల్లి ఎస్.ఇ. జెడ్‌లో జ్యోతి గ్రానైట్ పరిశ్రమలోని విద్యుత్ సరఫరా విభాగాలు తమ నిపుణులైన ఇంజనీరింగ్ సిబ్బందితో కలసి సందర్శించి యాజమాన్యం సలహాలు, సూచనలు స్వీకరించామని పద్మ జనార్దన్ రెడ్డి తెలిపారు. పరిశ్రమలకు, వ్యవసాయ రంగాలకు మెరుగైన, నాణ్యమైన సరఫరా విద్యుత్ లైన్ లాస్ లేకుండా సుమారు 2 వేల కోట్లతో మూడు జిల్లాలకు ఆర్.డి.ఎస్.ఎస్ పథకం అమలు కోసం టెండర్లు పిలిచినట్లు సి.ఎమ్.డి తెలిపారు. ఈ పథకంలో విద్యుత్ పంపిణీ వ్యవస్థలో లోపాలు సరిదిద్ది అవసరం అయిన ప్రాంతాలలో నూతన పరికరాలు ఏర్పాటు చేసి చిన్న, మధ్య, భారీ పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయనున్నట్లు సి.ఎమ్.డి తెలిపారు. పరిశ్రమల విద్యుత్ సరఫరా ద్వారా ఎనర్జీ సేల్స్ పెరిగి విద్యుత్ సంస్థ లాభాలు గడించే అవకాశాలు వుంటాయని అన్నారు. ముఖ్యమంత్రి అదేశాలు మేరకు ప్రకాశం జిల్లాలో మీట్ ది కస్టమర్ కార్యక్రమంలో భాగంగా జ్యోతి గ్రానైట్ పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ శిద్దా సుధీర్ కుమార్‌ని వారి పరిశ్రమలో కలవడం జరిగింది అని, విద్యుత్ సరఫరా కస్టమర్ విషయంలో జ్యోతి గ్రానైట్ సంస్థ తమ సంతృప్తి అభిప్రాయం వెలిబుచ్చడం సంతోషంగా ఉందని సి.ఎమ్.డి పద్మ జనార్దన్‌రెడ్డి తెలిపారు. అనంతరం జ్యోతి గ్రానైట్ మేనేజింగ్ డైరెక్టర్ శిద్దా సుధీర్ కుమార్ సిఎమ్‌డి పద్మ జనార్దన్‌రెడ్డిని పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ కె.వి.జీ. సత్యనారాయణ, ఇఇ పి శ్రీనివాసులు, ఇఇ మస్తాన్‌రావు, ఏడి మోహనరావు, ఇఇ కరీం, ఏఇ రవి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనపై ప్రజల్లో అసంతృప్తి

టీడీపీ మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన

విశాలాంధ్ర-సీఎస్‌పురం : వైసీపీ పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు ఆవేదనతో రగిలిపోతున్నారని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య) విమర్శించారు. గురువారం మండలంలోని చెన్నపునాయునిపల్లి, అయ్యలూరివారిపల్లి గ్రామాల్లో రాష్ట్రానికి ఇదేమి ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ నాయకులు గ్రామాల్లోని ఇంటింటికి తిరిగి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి పోస్టర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్ అబ్దుల్లా, ఎన్‌సి మాలకొండయ్య, డి తిరుపతయ్య, దాసరి మల్లికార్జున, చిన్న, గంగిరెడ్డి రామచంద్రారెడ్డి, పసుపులేటి గురుకృష్ణ, షేక్ మహబుబ్‌బాషా పాల్గొన్నారు.

చంద్రబాబు ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర-చీరాల : డిసెంబరు పదవ తేదీ చీరాల నియోజక వర్గ పర్యటనకు రానున్న మాజీ ముఖ్య మంత్రి, తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, స్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక గడియార స్తంభం కూడలి వద్ద ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అధికారం చెలాయిస్తున్న వైకాపా ప్రభుత్వ అరాచకాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఈ ప్రభుత్వంలో ఇబ్బందులు పడుతున్నారని, ఈ అసమర్థ ప్రభుత్వాన్ని సాగనంపే విధంగా ప్రజలు ఎదురు చూస్తున్నారని ప్రభుత్వ అసమర్థతను ప్రజలకు వివరిస్తారని తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరయి రోడ్డు షోను, తరువాత గడియార స్తంభం కూడలి వద్ద జరిగే బహిరంగ సభ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీరాల నియోజక వర్గ తెదేపా ఇంఛార్జి ఎంఎం కొండయ్య, ఎం అమర్ నాథ్, చీరాల వేటపాలెం మండల తెదేపా అధ్యక్షులు అధిక సంఖ్యలో తెదేపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుడిలో చోరీ

విశాలాంధ్ర-సింగరాయకొండ : సింగరాయకొండ గోపాల్ నగర్‌లోని పోలేరమ్మ దేవస్థానంలో బుధవారం రాత్రి దొంగల పడ్డారు. గుడిలోని హుండీని పగలగొట్టి నగదును దోచుకెళ్లినట్లు పోలీసులకు సమాచారం అందింది. పూర్తి సమాచారం అందాల్సి ఉంది.

స్కూల్ టీచర్స్ ఆటల పోటీలు

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక జేయం బి చర్చి ఆవరణంలో సంఘ సంఘ సండే స్కూల్ టీచర్స్ కు ఆటల పోటీలు నిర్వహించారు. వాలీబాల్, త్రో బాల్, టెన్నికాయిడ్, లెమన్ అండ్ స్పూన్, నీడిల్ అండ్ థ్రెడ్ ఆటలు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ ఆటల పోటీలలో విజేతలుగా నిలిచిన సండే స్కూల్ టీచర్స్కు సోమవారం జరిగే క్రిస్మస్ వేడుకలలో బహుమతులు అందించడం జరుగుతుందని పాస్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం క్రిస్మస్ నెల రోజులలో జరిగే క్రీస్తు పుట్టిన వేడుకలలో భాగంగా సంఘస్తులు అందరూ భక్తిశ్రద్ధలతో ఈ నెల మొత్తం సంతోషంతో ఆనందంగా క్రీస్తు ప్రభువు రాకను వేడుకగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. నిర్వహణ వై.స్వరూప్ కుమార్, పి జోరుష, డీజే ఆశీర్వాదం, టి ఇమ్మానుయేల్, ఫ్రాంక్లిన్, పిడి డేవిడ్ రాజు, కే రవి, టి పవిత్ర న్ తదితరులు పాల్గొన్నారు.

చిల్డ్రన్స్ సైన్స్‌కు మొగులూరు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-వెలిగండ్ల : తిరుపతి జిల్లా గూడూరు శంకరయ్య కాలేజీలో శుక్రవారం జరుగుతున్న రాష్ట్ర 30వ నేషనల్ సైన్స్ కాంగ్రెస్ కు వెలిగండ్ల మండలం మొగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పి స్నేహ తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థి ఎంపికైనదని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఆమెతో పాటు గైడ్గా వ్యవహరిస్తున్న సరోజినీ దేవి భౌతిక శాస్త్రం ఉపాధ్యాయిని వెళ్తున్నట్లు గురువారం తెలిపారు.

ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పఠాన్ అక్బర్ అలీ ఖాన్‌కు సన్మానం

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణంలోని స్థానిక నెహ్రూ నగర్‌లో దళిత బహుజన సొసైటీ వ్యవస్థాపకురాలు పులుసుగంటి శీలా ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలలో ది కంభం ప్రెస్ క్లబ్ (సబ్ డివిజన్)" అధ్యక్షులు పఠాన్ అక్బర్ అలీ ఖాన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దళిత బహుజన సొసైటీ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా ప్రార్థనతో ప్రారంభించి అనంతరం "ది కంభం ప్రెస్ క్లబ్ (సబ్ డివిజన్)" అధ్యక్షులు పఠాన్ అక్బర్ అలీ ఖాన్‌ను పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పులుసుగంటి శీలా మాట్లాడుతూ మీడియా రంగంలో దాదాపు 20 సంవత్సరాల అనుభవం ఉన్న పఠాన్ అక్బర్ అలీ ఖాన్ కంభం, బెస్తవారిపేట, అర్ధవీడు మండలాల సంయుక్త యూనియన్ "ది కంభం ప్రెస్ క్లబ్ (సబ్ డివిజన్)" అనే ఒక విలేకరుల యూనియన్‌ను స్థాపించి తద్వారా ఎన్నో సేవా చేస్తున్నారని, తన జీవితంలో ఎన్నో ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తూ ప్రజా సమస్యలకు ఒక పరిష్కారం చూపిస్తున్నారని, అలాంటి సేవాభావం కలిగిన జర్నలిస్టును దళిత బహుజన సొసైటీ ఆధ్వర్యంలో సన్మానించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి, నిరుపేద ఒంటరి మహిళలకు చీరలను పంపిణీ చేశారు. పులుసుగంటి శీలా మాట్లాడుతూ సెమీ క్రిస్మస్ వేడుకలు ఇంత ఘనంగా జరగడం యేసుక్రీస్తు కృపేనన్నారు.

జగన్ మళ్లీ సీఎం కావాలి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : సుపరిపాలన అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్ళీ సీఎం కావాలంటూ తిరుమల శ్రీవారి పాదాల నుంచి శ్రీశైలం సన్నిధి వరకు కోనసీమ జిల్లా కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి చేపట్టిన పాదయాత్రలో గురువారం దోర్నాలలోని మార్కెట్ యార్డ్ నుండి మంత్రి ఆదిమూలపు సురేష్ అధ్యర్యంలో మండల కన్వీనర్ గంటా రవణారెడ్డి ఆధ్యర్యంలో గంటా గురువారెడ్డి, ఎంపీపీ భర్త గుమ్మా పద్మజ యాల్లేష్, దోర్నాల సర్పంచ్ చిత్తూరి హారిక మరియు మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం తెలిపారు. ఎమ్మెల్యే చీర్ల జగ్గిరెడ్డి చేపట్టిన పాదయాత్ర గురువారం దోర్నాలకు చేరుకుంది. ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాట్లాడుతూ సుపరిపాలన అందిస్తున్న జగనన్నే మళ్ళీమళ్ళీ మన రాష్ట్రానికి కాబోయే సీఎం అని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో రామకూరు మాజీ సర్పంచ్ కుమారుడు మృతి

విశాలాంధ్ర-జెపంగులూరు : 16వ జాతీయ రహదారిపై కోనంకి ఫ్లైఓవర్ పైన జరిగిన ప్రమాదంలో రామకూరు గ్రామ మాజీ సర్పంచ్ మానం సుబ్బారావు కుమారుడు మానం రంగారావు (47) గురువారం మధ్యాహ్నం మరణించాడు. బుధవారం రాత్రి మార్టూరులో జరిగిన ఒక వివాహానికి హాజరై రాత్రి 8:30 గంటల సమయంలో రామకూరు గ్రామానికి మోటార్ సైకిల్‌పై వస్తుండగా ప్రమాదం జరిగింది. కోనంకి ఫ్లైఓవర్ పై వెళుతూ డౌన్‌లోకి వచ్చే సమయంలో ముందు వైపు వెళుతున్న వాహనం బ్రేక్ వేయడంతో వెనుకున్న మోటార్ సైకిల్ కూడా షడన్ బ్రేక్ వేశారు. దీంతో మోటార్ సైకిల్‌పై ఉన్న ఇద్దరు పడిపోయారు. ఈ ప్రమాదంలో మోటార్ బైక్ నడుపుతున్న వ్యక్తికి స్వల్ప గాయాలు కాగా వెనుక కూర్చున్న రంగారావు తలకు బలమైన గాయాలు అయ్యాయి. రంగారావును వెంటనే మార్టూరులోని హాస్పిటల్ తీసుకెళ్లి అక్కడనుండి గుంటూరులోని ఉదయ్ హాస్పిటల్ తీసుకొని వెళ్ళారు. అక్కడ పరీక్షించిన వైద్యులు బ్రెయిన్ డెడ్ అయిందనీ ఇంటికి తీసుకెళ్లమని చెప్పడంతో రంగారావును రామకూరు తీసుకొచ్చారు. గురువారం మధ్యాహ్నం ఒకటిన్నర సమయంలో ఆయన ప్రాణాలు విడిచాడు. గ్రామంలో వ్యవసాయం చేస్తూ, తండ్రి మానం సుబ్బారావుకు చేదోడు వాదోడుగా, సహకారం అందిస్తూ ఉంటాడు. రంగా రావుకు భార్య అనురాధ, కుమారుడు రామ్ చరణ్, కుమార్తె యశస్విని ఉన్నారు. రంగారావు మృతదేహాన్ని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ సందర్శించి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చింతల సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

నల్లమలపు ఫణీంద్ర కుమార్, తండ్రి రంగారెడ్డి గురవారెడ్డి పాలెం గ్రామం, సంతనూతలపాడు మండలం, ప్రకాశం జిల్లాకు చెందిన నల్లమలపు ఫణీంద్ర కుమార్‌కు చెందిన పాస్‌పోర్ట్ పోయినది. పాస్‌పోర్ట్ నెంబర్ **K 6904899** సంతనూతలపాడు మండలంలోని మైనంపాడు గ్రామంలో ఉన్న బ్యాంక్ పని మీద వెళ్లగా అక్కడ ఆ పాస్‌పోర్ట్ పోయినది. ఎవరికైనా దొరికితే ఈ క్రింది అడ్రస్‌కు పంపగలరు. పాస్‌పోర్ట్ నెంబర్ **K 6904899.**
అడ్రస్: నల్లమలపు ఫణిందర్ కుమార్ తండ్రి రంగారెడ్డి గురవారెడ్డి పాలెం గ్రామం సంతనూతలపాడు మండలం ప్రకాశం జిల్లా
సెల్ నెంబర్ : 9440265110

నోటీసు

అండర్ ఆర్డర్ 5 రూలు 20 ఆఫ్ సివిల్ ప్రొసీజర్ కోడ్
శ్రీ కనిగిరి జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
ఓ.ఎస్.నెం.17/2020

డా॥ కనమర్లపూడి కిరణ్‌కుమార్ - వాది
Vs
వేమా రాజేంద్ర బాబు మరియు ఒకరు - ప్రతివాదులు

టు
వేమా రాజేంద్రబాబు, తండ్రి రామమూర్తి, C/o. వక్కలగడ్డ మల్లిఖార్జునరావు, Ex. మున్సిపల్ చైర్‌పర్సన్, నాయుడు వీధి, ఎస్‌బిఐ ఏటిఎం ఎదురు, పాత బస్‌స్టేషన్ (దోర్నాల) సెంటర్, మార్కాపురం, ప్రకాశంజిల్లా గారికి

పై నంబరు దావాలో శ్రీ కోర్టువారు మీకు దావా సమన్లు పత్రికా ముఖంగా ఆదేశించి యున్నారు. కావున మీరు తేది 03-01-2023దిన ఉదయం గం॥10-30 లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగాకాని లేదా మీ ప్లీడరు ద్వారాకాని హాజరై మీకుగల అక్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో మీ పరోక్షముననే దావాను తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది : 03-01-2023
(By order of Court)

ఎం.వి. విజయ్‌కుమార్,
వాది తరపు అడ్వకేట్, కనిగిరి,
ప్రకాశంజిల్లా

వ్యవసాయ కార్మిక సంఘం జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర-జెపంగులూరు : మండల కేంద్రమైన పంగులూరు గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం జెండాను ఆ సంఘం సీనియర్ నాయకుడు, పోతుగంటి ఆదాం సాహెబ్ గురువారం ఉదయం ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర మహాసభ సందర్భంగా ప్రతి గ్రామంలోనూ సంఘం కార్యకర్తలు జండాని ఆవిష్కరణ చేస్తున్నట్టు తెలిపారు. ప్రజా సంఘాల నాయకులు రాయిణి వినోద్ బాబు, తలపనేని రామారావు, మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం, పుచ్చలపల్లి సుందరయ్య నాయకత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పీడిత ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో పోరాటాలు చేసిందని తెలిపారు. వ్యవసాయ కార్యవర్గ సంఘం రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని, ఆ సభలు విజయవంతం కావాలని కోరుతూ, గ్రామాల్లో సంఘం జెండాలు ఎగరేయడం జరుగు తుందని చెప్పారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఫాతిమాబి, సాయి, గార్లపాడు మస్తాన్, మట్టిపాటి పిచ్చా సాహెబ్, నందవరపు కమల్, నందవరపు అల్లయ్య, జజ్జన హనుమంతరావు, తానికొండ సుధాకర్, వెలుగోటి ఆదుం సాహెబ్, నందవరపు వీరాంజనేయులు ఉన్నారు.

నూతన తరగతి గదులకు భూమి పూజ

విశాలాంధ్ర-కంభం : మండలంలోని హజరత్ గూడెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో రెండవ దశ నాడు నేడు కార్యక్రమంలో భాగంగా అదనపు తరగతి గదుల నిర్మాణానికై పనులను ప్రారంభించారు. మండల విద్యాశాఖ అధికారి బి.మాల్యాద్రి, గ్రామ సర్పంచ్ మహబూబ్ పీరా, పేరెంట్స్ కమిటీ చైర్మన్ నాగేంద్ర ప్రసాద్‌లు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ 47 లక్షల రూపాయల నిధులతో రెండవ దశ నాడు నేడు కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు అదనంగా నాలుగు తరగతి గదులు మంజూరైనట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి లీలావతి, సిఆర్పి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

3వ రోజు శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక - 2023-24కు సంబంధించి మూడో రోజు శిక్షణా తరగతులను గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపీడీఓ నాసర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ శిక్షణ తరగతులను డిఎల్‌డిఓ సాయి కుమార్ పరిశీలించారు. జిపిడిపి ప్రణాళికపై సచివాలయం సిబ్బంది, ఫ్రంట్ లైన్ వర్కర్స్‌కి సూచనలు చేశారు.

భూరక్ష పథకంతో భూముల సమస్యల పరిష్కారం

విశాలాంధ్ర-అద్దంకి : భూరక్ష పథకం ద్వారా భూముల సమస్యలు పరిష్కరించబడ తాయని శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య అన్నారు. గురువారం మండలంలోని ఉప్పల పాడు గ్రామ సచివాలయం నందు వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం సమగ్ర భూసర్వే పుస్తకాలను కృష్ణచైతన్య రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహ శీల్దార్ జివి.సుబ్బారెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ జ్యోతి హనుమంతరావు పాల్గొన్నారు.

ధర్మం కాపాడబడినపుడే సమాజం శాంతియుతం

విశాలాంధ్ర-అద్దంకి : సర్వ మానవాళి శ్రేయస్సు కోరే సనాతన ధర్మం కాపాడబడినపుడే సమాజం శాంతియుతంగా అభివృద్ధి చెందు తుందని సమరసత సేవా ఫౌండేషన్ బాపట్ల జిల్లా సహ నిధిప్రముఖ్ చిన్ని మురళీకృష్ణ అన్నారు. ఫౌండేషన్ ఇంటింటా ధర్మ ప్రచారం కార్యక్రమంలో భాగంగా గురువారం అద్దంకిలో కరపత్రాలను, శ్రీవెంకటేశ్వరస్వామి స్టిక్కర్స్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ధర్మప్రచార కమిటీ అద్దంకి సబ్ డివిజన్ కన్వీనర్ అల్లంనేని కాశయ్య,ధర్మ ప్రచారక్ గద్దం శ్రీనివాసరావు, వీరబ్రహ్మేంద్రస్వామి హైందవ సమితి అధ్యక్షులు షేక్ కాలేషావలి, తిమ్మాయపాలెం కన్వీనర్ భీమిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో వైసీపీ నేతలు

విశాలాంధ్ర-తాళ్ళూరు : తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త రేషన్ డీలర్ భీమని కార్తీక్ వివాహ వేడుకల్లో వారు పాల్గొన్నారు. నూతన వధూవరులైన కార్తీక్, శ్రావణిలను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. తదనంతరం గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలతో మాట్లాడి వారిలో జోష్ నింపారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండవారిపాలెం సర్పంచ్ పి సుమలత శ్రీకాంత్‌రెడ్డి, మాధవరం గ్రామ వైసిపి నాయకులు జయరామిరెడ్డి, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రంపై రైతులకు అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రభుత్వ ధాన్యం కొనుగోలు పై రైతులు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాద్ రావు అన్నారు. మండలంలోని రామభద్రపురం గ్రామంలో గురువారం రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి దళారుల భారీ నుండి వారిని కాపాడడానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నేరుగా ఏర్పాటు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కొనుగోలు కేంద్రాలలో రైతులు సన్న రకాలైన ధాన్యాన్ని 75 కిలోల బస్తా 17 శాతం తేమ ఉన్నట్లయితే 1530 రూపాయలకు కొనుగోలు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

'వైవీ'ని కలిసిన సూరగాని

విశాలాంధ్ర-చీరాల : ఆంధ్రప్రదేశ్ బీసీ సేన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, చీరాల పట్టణ ఐదవ వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి సూరగాని లక్ష్మి గురువారం ఉదయం తాడేపల్లిలో పలువురు పార్టీ పెద్దలను కలిశారు. టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని తాడేపల్లిలోని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. జయహో బీసీ కార్యక్రమం జరిగిన తీరు గురించి ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైవిని కలిసిన వారిలో సూరగాని నరసింహారావు కూడా ఉన్నారు. అనంతరం జయహో బిసి కార్యక్రమానికి విజయవాడ వచ్చిన కడప మేయర్ కె.సురేష్‌ని సూరగాని దంపతులు మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు.

దేశభవిష్యత్తులో న్యాయ విద్యార్థులది కీలక పాత్ర

దగ్గుబాటి పురంధేశ్వరి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : దేశభవిష్యత్తులో న్యాయ విద్యార్థులది కీలకమైన పాత్ర అని కేంద్ర మానవ వనరుల శాఖా మాజీ మంత్రి, భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జాతీయ నాయకురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. గురువారం స్థానిక పెళ్లూరు సరాచి హోటల్ ఎదురుగా నూతనంగా నిర్మితమైన ఇందిరా ప్రియదర్శిని లా కాలేజీ భవన ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేదమంత్రోచ్చారణల మధ్య కాలేజీ భవనాన్ని ఆమె ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో పాల్గొన్న పలువురు అతిథులు కాలేజీలోని వివిధ విభాగాలను ప్రారంభించారు. విశిష్ట అతిథి, విద్యాభారతి జాతీయ అధ్యక్షులు కైలాష్ చంద్రశర్మ మాట్లాడుతూ విద్యాభివృద్ధి పైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉందన్నారు. కార్య క్రమానికి అధ్యక్షత వహించిన కాలేజీ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నరశింగరావు మాట్లాడుతూ 1990లో గుంటూరులో ప్రారంభమైన లా కాలేజీని ఒంగోలుకు తీసుకు రావడానికి ఎవరె వరు ఎలా కృషి చేసింది వివరించారు. స్థలాన్న కమిటీ సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ చిలమ కూరి వెంకట రామకృష్ణారావు బహూ కరించారన్నారు.

కాలేజ్ సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ చిలమకూరి వెంకట రామకృష్ణారావు మాట్లాడుతూ కోటి రూపాయల నగదు మాత్రమే అందుబాటులో ఉన్న సమయంలో కాలేజీ భవన నిర్మాణానికి అధ్యక్షులు నరశింగరావు తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ మరువలేనిదన్నారు. కాలేజీ మొట్ట మొదటి ప్రిన్సిపాల్ ఎస్‌కె సంషుద్దీన్‌తో పాటు పలువురిని కమిటీ సభ్యులు బత్తిని మహేష్, శిఖాకొల్లి సాంబ శివరావు, కోశాధికారి కురుగంటి శ్రీరామశర్మ, బొల్లా పల్లి సుబ్రహ్మణ్య హనుమత్ కిషోర్, పరుచూరి వెంకట రంగనాధం, ప్రస్తుత ప్రిన్సిపాల్ డాక్టర్ కౌతరపు నటరాజ కుమార్‌లు సత్కరించారు. విద్యా భారతి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ జి.నాగేశ్వరరావు, బెంగళూరు. ఎంఎస్ రామయ్య కాలేజీ పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్, కెఎస్ రాజానందం, బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

భారత స్వాతంత్ర్య అమృతోత్సవాలకు పొన్నూరుకు ఆహ్వానం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : భారత స్వాతంత్ర్య అమృతోత్సవాలను పురస్కరించుకుని సంస్కార భారతి ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులోని ఆంధ్ర గీర్వాణి విద్యాపీఠంలో నిర్వహించే స్వాతంత్ర్య స్ఫూర్తి-సాహిత్య దీప్తి పేరుతో నిర్వహించే రాష్ట్ర స్థాయి సదస్సులో ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పొన్నూరు వేంకట శ్రీనివాసులుకు ఆహ్వానం అందించింది. జాతీయోద్యమంలో ఉద్యమ గీతాలు అనే అంశంపై ఆయన ప్రసంగిస్తారని సంస్కార భారతి రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ, ప్రకాశం జిల్లా సంయోజకులు రాజమన్నార్ తెలిపారు. ఈనెల 11వ తేదీ జరిగే రాష్ట్ర స్థాయి సాహిత్య సదస్సులో రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభిస్తారని తెలిపారు. ముద్రించిన స్వాతంత్ర్య అమృత మహోత్సవాల ప్రత్యేక సంచికను హోం మంత్రి ఆవిష్కరిస్తారని తెలిపారు. పొన్నూరు వేంకట శ్రీనివాసులు అమృత మహోత్సవాల ముగింపు కార్యక్రమంలో ప్రసంగించే అవకాశం రావటం పట్ల ప్రకాశం జిల్లా రచయితల సంఘం కార్యదర్శి యత్తపు కొండారెడ్డి, కోశాధికారి కె.వి.రమణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

కంబాలదిన్నె టీడీపీ ఇన్‌చార్జిగా కోటపాటి వెంకటేశ్వర్లు

విశాలంధ్ర-పామూరు : మండలంలోని కంబాలదిన్నె పంచాయతీ టిడిపి ఇన్చార్జిగా కోటపాటి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. మంగళవారం రాత్రి రజాసాయిపేటలో జరిగిన ఇది ఏమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో కోటపాటి వెంకటేశ్వర్లు మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథులుగా హాజరైన మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడ వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి బొల్లా మాల్యాద్రిలు మాట్లాడుతూ వైసిపి పాలన వైఫల్యాలను ఇంటింటా తెలియపరిచి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోటపాటి వెంకటేశ్వర్లకు సూచనలు చేస్తూ అభినందించారు. కార్య క్రమంలో ఒంగోలు బీసీ సెల్ అధ్యక్షులు రమేసు, అడుచుమల్లి ప్రభాకర్, గుంటుపల్లి శీను, గ్రామ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు పొన్నగంటి పెద్ద రోశయ్య, పామూరు మండల మహిళా కార్యదర్శి జయమ్మ, గ్రామ పార్టీ మహిళా అధ్యక్షురాలు సురా గోవిందమ్మ, గ్రామ ఐటీడీపీ కోఆర్డినేటర్ గోళ్ళ వీరబాబు, కొమ్మలపాటి రామయ్య, పేట రవి, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎరిక్షన్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు పుట్టినరోజు సందర్భంగా బుధవారం టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ముప్పా రంగసాయి యాదవ్ ఎరిక్షన్ బాబును మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రంగసాయి యాదవ్ మాట్లాడుతూ ఎరిక్షన్ బాబు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. అలానే రానున్న కాలంలో మరెన్నో ఉన్నత పదవులు సాధించాలని టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ముప్పా రంగసాయి యాదవ్ ఆకాంక్షించారు.

అంగన్‌వాడి సూపర్‌వైజర్‌కి సన్మానం

విశాలాంధ్ర-వెలిగండ్ల : నూతనంగా సెలెక్ట్ కాబడిన అంగన్వాడి సూపర్వైజర్ తాతపూడి ఉషశ్రీని ఎంపీడీవో తాతపూడి సుకుమార్ వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అంగన్వాడి పాఠశాలోని పిల్లలకు మెరుగైన విద్యుతపాటు పాఠశాలల పైన పర్యవేక్షణ ఉంచి కార్యకర్తలు నిరంతరం పాఠశాలకు పని దినాలను పర్యవేక్షించ వలసిన బాధ్యతలను సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థినులకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-బేస్తవారిపేట : శ్రీ దత్తాత్రేయ జయంతి సందర్భంగా మండలంలోని గంటాపురం ప్రాథమికోన్నత పాఠశాలలోని 50 మంది విద్యార్థినులకు ఆంగ్లోపాధ్యాయుడు అద్దంకి రాజశేఖర్ సహకారంతో దుస్తులు, 2వందల రిబ్బన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్తపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ భాస్కర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు భక్తి భావంతో పాటు సేవా దృక్పదాన్ని కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు దుస్తులతో పాటు స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి మల్లికార్జున రావు, పీసీ కమిటీ వైస్ చైర్మన్ స్వప్న పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

విశాలాంధ్ర-పామూరు : ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయముతో గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఎంపీడీవో వి శ్రీనివాసులు, వీ బ్రహ్మానందరెడ్డిలు అన్నారు. గురువారం జరిగిన పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2023-24 శిక్షణా కార్యక్రమ మనకు అంగన్వాడి కార్యకర్తలు, సర్వే అసిస్టెంట్లు, వీఆర్వోలు, ఏఎన్ఎంలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎంపీటీసీ సభ్యులు హాజరైనారు. ఈ కార్య క్రమములో రవీంద్రనాథ్, ఆర్డబ్ల్యూఎస్ జాన్ పౌల్‌రాజు, సిడిఎస్ సూపర్వైజర్ దేవ కృపావరం, వెలుగు ఏపీఎం రజిని, రిసోర్స్ పర్సన్స్ షేక్ జానీ, ఎం మహేష్‌బాబు, ఎన్ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమాన్ని విస్మరించిన వైసీపీ ప్రభుత్వం

అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర-అద్దంకి : పంటలకు పెట్టుబడులు పెట్టి దెబ్బతిన్న కారణంగా అప్పుల బాధతాళ లేక ఆత్మహత్య చేసుకున్న రైతులు కుటుంబాలను ఆదుకోవాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ రాష్ట్ర ప్రభూత్వాన్ని డిమాండ్ చేశారు.కొరిశపాడు మండలం పి.గుడిపాడు గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న రైతులు విజయారావు,వెంకటసుబ్బారావు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రవికుమార్ గురువారం పరామర్శించారు. ఈసందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికార వైసీపీ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని విస్మరించడం వల్లనే రైతులు అప్పులు బాధతో ఆత్మహత్యలకు పాల్పడు తున్నారన్నారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు దాదాపు 25మంది రైతులు ఆత్మహత్యలు చేసుకొని చనిపోగా కేవలం 7గురికి మాత్రమే ప్రభూత్వం పరిహారం చెల్లించి చేతులు దులుపుకోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు బతకాలన్నా, రైతన్నలు బాగుపడాలన్నా వైకాపాని గద్దె దించాలన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం అందజేసి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభూత్వాన్ని ఎమ్మెల్యే రవికుమార్ డిమాండ్ చేశారు. అధికారులు, ప్రభూత్వం అప్రమత్తతతో వ్యవహరించి రైతాం గానికి అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

అభివృద్ధి ప్రణాళికలలో సమన్వయంతో పనిచేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామ అభివృద్ధి ప్రణాళి కలపై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంపీడీవో కే కుసుమకుమారి అన్నారు. మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం గ్రామాభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ కార్యక్రమం మూడవరోజు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి అందరి భాగస్వామ్యంతో అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలన్నారు. శాఖల వారీగా అన్ని శాఖలకు సంబంధించి ప్రగతి నివేదికలు గ్రామ సభల్లో చర్చించి మానవ అభివృద్ధి కొరకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో బి రామాంజనేయులు, ఈవోపీఆర్డి పి ఓబులేసు, సీనియర్ అసిస్టెంట్ సింగంశెట్టి సత్యనారాయణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మధుసూదనరావు, ఏపీఓకే కొండయ్య, పంచాయతీ కార్యదర్శులు రాజశేఖర్‌రెడ్డి, మధుబాబు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రైవేటు కార్యక్రమంలో ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని చీతిరాల కల్యాణ మండపంలో పట్టణానికి చెందిన కొండెబోయిన శ్రీనివాసులు లక్ష్మీదేవిల కుమారుడు నవీన్ కుమార్ మరియు శ్వేతాలకు జరిగిన వివాహ కార్యక్రమానికి గిద్దలూరు టిడిపి ఇన్చార్జ్ ముత్తు ముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

హద్దురాళ్లు తొలగింపు

విశాలాంధ్ర-పామూరు : వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చుకోకుండా వేసిన వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే నష్టపోవాల్సి వస్తుందని తహసీల్దార్ ప్రసాద్ హెచ్చరిస్తున్నారు. గురువారం మండలంలోని బొట్ల గూడూరు గ్రామంలో సర్వే నెంబర్ 35లో అక్రమ లేఅవుట్‌లో ప్లాట్ల హద్దురాళ్లను తొలగించి మండల రెవెన్యూ కార్యా లయానికి ట్రాక్టర్లలో తరలించారు. తహసీల్దార్ ప్రసాద్ మాట్లా డుతూ అనుమతులు లేని అన్ని లేఔట్‌లో హద్దురాలను తొలగి స్తున్నామన్నారు. స్థిర వ్యాపారులు కన్వర్షన్ ఫీజులు చెల్లించి, ఆయా పంచాయతీల అప్రూవల్ పొంది అక్రమ లేఔట్లను సక్రమ లేఅవుట్లుగా అనుమతులు పొందాలన్నారు.

రైతులకు అండగా జగనన్న ప్రభుత్వం

బాచిన కృష్ణ చైతన్య

విశాలాంధ్ర-బల్లికురవ : భూముల రీ సర్వే ద్వారా అన్నదాతలకు అండగా అనుమాత్రం శ్రమ లేకుండా జగనన్న భూహక్కు పత్రాలు అందజేయటం దేశంలోనే ఒక చారిత్రాత్మక ఘట్టమని ఆంధ్రప్రదేశ్ శాప్ నెట్వర్క్ చైర్మన్, అద్దంకి వైసిపి ఇన్చార్జ్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు. గురువారం మండల పరిధిలోని కొప్పెరపాడు గ్రామంలో సచివాలయం వద్ద వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకం సమగ్ర భూసర్వే పత్రాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రైతులు పాసుపుస్తకాల కోసం కాళ్లు అరిగేలాగా ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగి అధిక మొత్తంలో లంచాలు ఇవ్వందే పనులు జరిగేవి కావన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీవో సరోజిని, తహసీల్దార్ సీతారత్నం, పంచాయితీ కార్యదర్శి కుమారస్వామి, సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల పేరయ్య, గ్రామ సర్పంచి బండారు వెంకాయమ్మ గురవయ్య, పసల అంజలి నాగేశ్వరరావు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోని ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-పీసీపల్లి : తిరుమల -తిరుపతి పాలక మండలి సభ్యులు శాసన సభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ పీసీ పల్లి మండలం వెంగళయపల్లి సచివాలయం పరిధిలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో పాల్గొన్నారు. ఆ గ్రామ ప్రజలు మేళా తాళలతో డప్పులతో మ్రోగిస్తు పెద్ద ఎత్తున ఆహ్వానం పలికారు. శాసనసభ్యులు ప్రజలందరితో మాట్లాడుతూ నూతన ఒరవడితో ప్రతి ఇంటికి వెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతున్నాయా లేదా తెలుసు కొంటు వారి స్థితి గతులు తెలుసుకొనే నూతన ఒరవడి మన ముఖ్య మంత్రి వైస్ జగన్మోహన్‌రెడ్డి సృష్టించారని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు ఎలా కత్తిరించాలా అనే ఆలోచన తో పరిపాలన చేయగా నేడు మన జగనన్న ప్రభుత్వం అర్హులను వెతికి మరీ లబ్ది చేకూరుస్తున్నారని అన్నారు. పారదర్శక పాలన దేశంలోనే ఇదేనని అన్నారు. గడప గడపలోని మహిళలు హారతులు ఇస్తూ స్వాగతం పలికారు. కార్యక్రమం రాత్రి 10గంటలు అయిన సంతోషంతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమం వెంగళాయపల్లి నాయకులు అలవల నరసింహం ఆధ్వర్యంలో జరిగింది. ఎంపీపీ జాషన్య, జడ్పీటీసీ లక్ష్మి కాంతం, బొర్రా రెడ్డి సర్పంచ్ లక్ష్మి దేవి, ఎంపీటీసీ రమణమ్మ, ఎంపీటీసీ కొండా రెడ్డి, ఓంకార్‌రెడ్డి, లెక్కల రమణయ్య, పెద్దిరెడ్డి ఓబులరెడ్డి, ముప్పురి వెంకటేశ్వర్లు, సారెడ్డి నాగార్జున, బొందల వెంకట సుబ్బారెడ్డి, చల్లా రమణయ్య, ఆలూరి సుధాకర్ పాల్గొన్నారు.

జీపీడీపీపై శిక్షణ

విశాలాంధ్ర-అర్ధవీడు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రాబోవు ఆర్థిక సవంత్సరానికి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూప కల్పనపై మూడో రోజైన గురువారం శిక్షణ కొనసాగింది. పరిశీలకులుగా మండల ప్రత్యేక అధికారి ఇరిగేషన్ ఎస్‌ఈ కె లక్ష్మిరెడ్డి హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి విడుదలయ్యే నిధులను ఎలా ఖర్చు చేయాలో ఎంపిడిఓ టి వీరభద్రాచారి, సూపరింటెండెంట్ సాంబశివరావు, వైఎస్ఆర్ కెపి ఏపీఎం రామయోగయ్య, కార్యదర్శులు ఏ.ఆంజనేయులు, ఏ వెంకటేశ్వర్లు శిక్షణ ఇచ్చారు. మండలంలోని, సంక్షేమ సహాయకులు, విఆర్వోలు, ఏఎన్ఎంలు, పశుసంవర్ధక శాఖ సహాయకులు శిక్షణ పొందిన వారిలో వున్నారు.

అయ్యప్ప స్వామి ఆలయాన్ని సందర్శించిన డాక్టర్ చంద్రమౌళి

విశాలాంధ్ర-పామూరు : తిరుపతిలోని సప్తగిరి నగర్ నందు అయ్యప్ప సేవా ట్రస్ట్ స్థాపించి 18 శాస్త్ర అవతారాలతో అయ్యప్ప స్వామి దేవస్థానం నిర్మించిన జీవశాస్త్ర అష్టాదశ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవస్థానం గురుస్వామి డాక్టర్ చంద్రమౌళి గురువారం పామూరులో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానం ను సందర్శించ్చారు. దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గుత్తి వెంకటరాజా స్వామి చంద్రమౌళి స్వామిని ఆహ్వానించి దేవస్థానం ప్రధాన అర్చకులు చిమట పట్టాభి స్వామి చే ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రమౌళి స్వామి మాట్లాడుతూ బుధవారం సిఎస్ పురం గ్రామానికి రావడం జరిగిందని దేవస్థానం చైర్మన్ గుత్తి వెంకటరాజా స్వామి ఆహ్వానం మేరకు దేవస్థానానికి రావడం జరిగిందని తెలిపారు. దేవస్థానం అభివృద్ధి కొరకు చేస్తున్న కార్యక్రమాలు నిత్య అన్నదాన కార్యక్రమం, స్వామివారికి బంగారు కిరీటం కోసం చేస్తున్న ప్రయత్నాలు తదితర అంశాలను గుత్తి వెంకట రాజ స్వామి చంద్రమౌళి స్వామికి వివరించారు. స్వామివారికి మీరు చేస్తున్న సేవ అయ్యప్ప స్వామి కరుణ కటాక్షములు మీపై మీ కుటుంబం పై ఎల్లవేళలా ఉంటాయని దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్లు గుత్తి వెంకటరాజా స్వామి, కావిటి సుబ్బయ్యలను ఆశీర్వదించారు.

12న మిర్చి రైతుల ధర్నాను జయప్రదం చేయండి

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేవండ్ల శ్రీనివాస్

ఫోటోలాంధ్ర-దొనకొండ 17: : ఈన్నాసొత్తున్న 12మీడీమేదీ సవ్వమసెండలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేవండ్ల శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని రామాపురం, బసిరెడ్డిపల్లి, పుల్లాయపల్లి, కొచ్చెర్లకోట గ్రామాల్లో మండల నాయకులు చెన్నెబోయిన గురుమూర్తి, కూరేటి బాలయ్యతో కలిసి పర్యటించిన ఆయన మిర్చీ పొలాలను పరిశీలించారు. అన్నీ గ్రామాల్లో కుచ్చు ముడుత తెగులు సోకి మిరప పూర్తిగా దెబ్బ తినిందని, ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి నష్ట పరిహారం కొరకు ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని మిర్చీ సాగు చేసిన రైతులందరూ అధిక సంఖ్యలో 12న దొనకొండకు చేరుకుని ధర్నాలో పాల్గొనాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మండల రైతు సంఘం నాయకులు చెన్నెబోయిన గురు మూర్తి, కూరేటి బాలయ్య పాల్గొన్నారు.

వైభవంగా పోతురాజు సమేత పోలేరమ్మ తల్లి కొలుపులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల కేంద్రమైన ముండ్లమూరులో శ్రీ పోతురాజు సమేత పోలేరమ్మ తల్లి ఏడాది కొలుపులు బుధవారం రాత్రి నుండి వైభవంగా ప్రారంభ య్యాయి. గ్రామంలో ఏడాది క్రితం గ్రామస్తుల సహకారంతో పోతురాజు సమేత పోలేరమ్మ తల్లి దేవాలయాన్ని ప్రారంభించారు. ఏడాది పూర్తి కావస్తున్న సందర్భంగా శక్తి కొలుపులలో భాగంగా బుధవారం అర్ధరాత్రి గ్రామ శివారులో గల నాలుగు వైపులా గమీడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ఉదయం భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఒక్కపొద్దు ఉపవాసాలు ఉండి అమ్మవారికి పొంగల్ పొంగించి నైవేద్యం సమర్పించారు. ఊరి చివరన గల గమ్మిడి వద్ద వనభోజనాల కార్యక్రమం లో గ్రామస్తులు ఐక్యంగా పాల్గొన్నారు. రాత్రికి పోలేరమ్మకు నిలుపు సంబరాలు నిర్వహించనున్నారు. ఆయా కార్యక్రమాలలో ఆలయ పూజారులు గ్రామ పెద్దలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రెస్‌క్లబ్‌లో వైద్యశిబిరాన్ని ప్రారంభించిన సబ్ కలెక్టర్

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : స్థానిక మార్కాపురం ప్రెస్‌క్లబ్బులో ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని ముఖ్య అతిథిలుగా మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, మార్కాపురం సబ్ కలెక్టర్ సేథుమాధవన్, మునిసిపల్ చైర్మన్ కృష్ణ విచ్చేసి ప్రారంభించారు. ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ వైద్యశిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు. ఒంగోలు కిమ్స్ వైద్యులు బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు డి.మోహన్‌రెడ్డి, వెన్నా వెంకటేశ్వరరెడ్డిలు పర్యవేక్షించారు.

మహిళలను వేధిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-పామూరు : పని ప్రదేశాల్లో మహిళలు వేధింపులకు గురికాకుండా ఉండేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రయివేట్ సంస్థలు తగిన చర్యలు తీసుకోవాలని ఉప సర్పంచ్ కందుల శ్రీనివాసరెడ్డి, ఐసీడీఎస్ సూపర్వైజర్ దేవకృపావరం అన్నారు. గురువారం దుబగుంట గ్రామంలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధం పరిహారంపై అవగాహన కార్యక్రమం కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమం, స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు ఎస్ కె.నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

లక్కవరంలో క్షేత్ర పర్యటన

- వరి పంట పొలాలను పరిశీలన

విశాలాంధ్ర-తాళ్లూరు : మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్‌రావు గురువారం మండలంలోని లక్కవరం గ్రామంలో పర్యటించారు. ఆయన క్షేత్ర పర్యటనలో భాగంగా వరి పంట పొలాలను పరిశీలించారు. వరి పండించే రైతులకు అవగాహన కలిగిస్తూ సస్యరక్షణలో జీవ నియంత్రణ, ప్రకృతి విధానం ఎంతో ఉపకరిస్తుందని ఆయన తెలిపారు. వరి పంట సాగులో పంటకు లాభాన్ని చేకూర్చే మిత్ర పురుగులు, పంటను నష్టపరిచే శత్రు పురుగులు ఇలాంటి వాటిని గుర్తించి వ్యవసాయంలో మెలకువలు సాధించాలని తెలిపారు. తోడేలు సాలీడు, శివంగి సాలీడు, గుండ్రని సాలీడు, నాలుగు దవడల సాలీడు, పట్టు సాలీడు, అక్షింతల పురుగు, పచ్చనల్లి, తూనీగలు, మిడతలు మిత్ర పురుగులుగా పంటకు లాభాలు చేకూరుస్తాయని ఆయన తెలిపారు. సుడిదోమ, పచ్చ దోమ, తెల్ల దోమ, ఆకు చుట్టుపురుగు తదితర పురుగులు పంటలు నాశనం చేస్తాయని దీనిని గుర్తించి రైతులు వ్యవసాయాన్ని కొనసాగించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

డాక్టర్ లేకపోవటం వల్లనే నా ఎద్దు చనిపోయింది

రైతు శ్రీనివాసరావు ఆవేదన

విశాలాంధ్ర-జెపంగులూరు : పంగులూరు పశువుల హాస్పిటల్లో డాక్టర్ లేకపోవడం వల్లనే నా ఎద్దు చనిపోయింది. డాక్టర్ ఉంటే, నా ఎద్దు బతికేదని, పంగులూరు గ్రామానికి చెందిన రైతు మారబత్తిన శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఎద్దు గురువారం తెల్లవారుజామున మృతి చెందింది. 80 వేల రూపాయల విలువచేసే ఎద్దు చనిపోవడం వలన తన జీవనాధారం పోయిందని శ్రీనివాసరావు ఆవేదన చెందుతున్నారు." పశు వైద్యుల నిర్లక్ష్యం- మూగజీవి ప్రాణానికి ముప్పు" అన్న శీర్షికతో, గతవారం 2వ తేదీన ప్రచురితమైన విషయం విదితమే. వారం రోజుల నుండి సరైన వైద్యం అందక ఎద్దు మృతి చెందింది. మూడు రోజుల క్రితం రక్త పరీక్షలు చేయించారు. విష ఆహారం తిన్నదని, రక్త కణాలు బాగా పడిపోయాయని తేలిందని శ్రీనివాసరావు తెలిపాడు. శ్రీనివాసరావు కుటుంబం సెంటు భూమి లేక ఎద్దుల వ్యవసాయాన్ని నమ్ముకున్నారు. ఇప్పుడు ఒక ఎద్దు మరణించడంతో కుటుంబం ఆవేదన చెందుతుంది. పంగులూరు పశు వైద్యశాలకు గత కొద్ది కాలంగా రెగ్యులర్ డాక్టర్ లేకపోవడం వలన పశువులకు వైద్యం అందడం లేదని గ్రామ రైతులు చెబుతున్నారు. రెగ్యులర్ డాక్టర్లు లేకపోవడంతో పశువులను సరిగా చూడలేకపోవటం వలన వైద్యం కావాల్సి వస్తే ప్రైవేట్ వైద్యులను ఆశ్రయించాల్సి వస్తుందని రైతులు తెలిపారు. కేవలం డాక్టర్ లేకపోవడం వల్లనే ఎద్దు మరణించిందని, వెంటనే రెగ్యులర్ డాక్టర్లను నియమించాలని, రైతు సంఘం బాపట్ల కార్యదర్శి తలుపునేని రామారావు పేర్కొన్నారు. చందలూరు, పంగులూరు పశువైద్యశాలలకు డాక్టర్లు లేరని అందువలన వలన పశువులకు వైద్య సక్రమంగా అందడం లేదని అన్నారు. వెంటనే డాక్టర్లను నియమించి, మంచి మందులను అందుబాటులోకి తీసుకురావాలని రామారావు డిమాండ్ చేశారు.

సత్తా చాటిన నంద్యాల జిల్లా ఎద్దు

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని దేవరాజుగట్టు గ్రామ సమీపంలోని శ్రీ కాశీనాయన 27వ ఆరాధన మహోత్సవం సందర్భంగా తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల పోటీలు గురువారం హోరాహోరీగా సాగాయి. నంద్యాల జిల్లా, గుంపురుమానిదిన్నె గ్రామానికి చెందిన కుందూరు రాంభూపాల్‌రెడ్డి ఎడ్ల జత 2,641.03 అడుగులు లాగి మొదటి బహుమతి పొందగా నంద్యాల జిల్లా బిల్లాపురం గ్రామానికి చెందిన భూమా గోవర్ధన్ రెడ్డి ఎడ్ల జత 2,505 అడుగులు లాగి తృతీయ బహుమతి పొందగా కడప జిల్లా అన్నం వారి పల్లి గ్రామానికి చెందిన శీలం జగన్మోహన్‌రెడ్డి ఎడ్ల జత 2,228 అడుగులు లాగి మూడో బహుమతి పొందగా, కడప జిల్లా బురుజుపల్లి గ్రామానికి చెందిన ఎర్రమాల రోహిత్‌రెడ్డి ఎడ్ల జత 1800అడుగులు లాగి నాలుగో బహుమతి పొందగా, నంద్యాల జిల్లా పెసరవాయి గ్రామానికి చెందిన సయ్యద్ కలాం భాష ఎడ్ల జత 1,725.07అడుగులు లాగి ఐదో బహుమతి పొందగా, కడప జిల్లా పొద్దుటూరు టౌన్‌కు చెందిన శివ ప్రదీప్‌రెడ్డి ఎడ్లజత 1723.08అడుగులు లాగి ఆరో బహుమతి చేసు కున్నాయి. పొందిన ఎడ్ల జతలకు ఆయా దాతలు ప్రధానం చేశారు. న్యాయనిర్ణేతలుగా గుంటక సుబ్బారెడ్డి గుంతక పాపిరెడ్డి గొట్టం సూర్యనారాయణ రెడ్డి వ్యవహరించారు. పిల్లను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆశ్రమంలో పుట్టినరోజు

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : పట్టణంలోని స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక రుగ్మత వికలాంగుల ఆశ్రమం నందు గురువారం గోపిశెట్టి శ్రీనివాసులు (ఆర్మీ) సతీమణి కల్పనల కుమార్తె అయినటువంటి గోపిశెట్టి క్రీతిక పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలోని మానసిక రుగ్మత గల పిల్లల, వృద్ధుల మధ్య కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేస్తూ, ఇలాగే క్రీతిక మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆ దేవుని చల్లని దీవెనలు ప్రసాదించి నిండు నూరేళ్లు, ఆయురా రోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ఈ మహోన్నతమైన సేవా కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించి ఒక్కరోజు మానసిక వికలాంగుల యొక్క "ఆకలిని" తీర్చినందున గోపిశెట్టి శ్రీనివాసులు కల్పనలకు ఆశ్రమం వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు. నిత్యం ఏదైనా సందర్భంగా పుట్టినరోజు మరియు పెళ్లిరోజులలో ఖర్చుచేసే మొత్తంలో కొంచెం ఇటు వంటి వారికి ఉపయోగించి వారి యొక్క ఆఖరిని తీర్చవలసిందిగా ఆశ్రమం వారు కోరుచున్నారు. ఎవరైనా దాతలు ఆర్థిక సహాయ సహకారాలు అందించాలన్నచో చెన్నుపల్లి కాశయ్య 9603580633 నెంబర్‌ని సంప్రదించాలని కోరారు.

నేడు స్వాతి షాపింగ్ మాల్ ప్రారంభం

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక కర్నూల్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన స్వాతి షాపింగ్ మాల్‌ను శుక్రవారం ప్రారంభిస్తున్నట్లు మాల్ మేనేజింగ్ డైరెక్టర్ సాత్విక్ తెలిపారు. స్థానిక కెబి రెస్టారెంట్‌లో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సాత్విక్ మాట్లాడుతూ షాపింగ్ మాల్‌ను మాజీ రాష్ట్ర మంత్రి బాలినేని శ్రీనివాసలరెడ్డి ప్రారంభిస్తుండగా, జ్యోతి ప్రజ్వలనను సినీ తారలు మెహరీన్ కౌర్, అనసూయ భరద్వాజ్‌లు చేయనున్నట్లు తెలిపారు. అలాగే కంచిపట్టు చీరలు;హైఫ్యాన్సీ ఫ్లోర్‌ను బాలినేని సచీదేవి, కిడ్స్ వేర్ ఫ్లోర్‌ను నగర మేయర్ గంగాడ సుజాత, మెన్స్‌వేర్ ఫ్లోర్‌ను మాజీ మంత్రి శిద్దా రాఘవరావును, లేడీస్ వేర్ ఫ్లోర్‌ను జిల్లా ఎస్పీ మల్లికగర్గ్‌లు ప్రారంభిస్తారనితెలిపారు. ప్రత్యేక ఆహ్వానితులుగా శిద్దా పాండురంగారావు, శిద్దా హనుమంతరావులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

భవ్యశ్రీకి అభినందనలు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : గత నెల 25 నుండి 29వ తేదీ వరకు కర్నూలు జిల్లాలో జరిగిన జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్ టోర్నమెంట్లో ఏపీ జట్టు తరపున మండలంలోని మైనంపాడు హైస్కూల్ విద్యార్థి భవ్యశ్రీ పాల్గొంది. ఈ పోటీలలో రాష్ట్ర జట్టు బంగారు పతకాన్ని సాధించింది. బుధవారం హైస్కూల్లో జరిగిన అభినందన సభలో పలువురు పాల్గొని జట్టు తరుపున ఆడి బంగారు పతకాన్ని సాధించిన భవ్యశ్రీని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎస్‌కె మహబూబ్ సుభాని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఆకుల బ్రహ్మయ్య, గ్రామ పెద్దలు గుండవరపు సుబ్బారావు, పాఠశాల పిడి కే వనజ, పిఈటి టీ రవికుమార్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి ఏపీపీఎస్సీ శాఖ పరీక్షలు

- డీఆర్వో లక్ష్మీశివజ్యోతి

విశాలాంధ్ర - బాపట్ల : నేటి నుండి జిల్లాలో జరగనున్న ఏపీపీఎస్సీ శాఖా పరీక్షలకు విస్తృత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా రెవిన్యూ అధికారి లక్ష్మీశివజ్యోతి తెలిపారు. ఈ మేరకు గురువారం అధికారులతో తన ఛాంబర్‌లో సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. జిల్లా వ్యాప్తంగా పరీక్షలకు 1983 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. వేటపాలెం మండలం సెంట్ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాలను పరీక్షా కేంద్రంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు జరుగుతాయన్నారు. అభ్యర్థులు ఉదయం 8.30 గంటల లోపు పరీక్షా కేంద్రానికి రావాలన్నారు. పరీక్షా కేంద్రం వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అభ్యర్థులకు ఆనారోగ్య సమస్యలు తలెత్తకుండా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రం వద్ద నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్తు అధికారులను ఆదేశించారు.

వేల్పూరులో సమస్యలను పరిష్కరించాలని సీఎస్‌కు వినతి

విశాలాంధ్ర-శావల్యాపురం : మండలంలోని వేల్పూరు గ్రామంలో నెలకొని యున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల బీజేపీ నాయకులు గట్టుపల్లి శ్రీనివాసరావు తాడేపల్లిలోని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో గురువారం కలసి వినతి పత్రాన్ని అందజేశారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ వేల్పూరులో కోఎడ్యుకేషన్ కళాశాలను మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వం వెంటనే జీవో విడుదల చేయాలని, వేల్పూరు నుంచి వెలమావారిపాలెం వెళ్ళే మార్గంలో రోడ్డుపై గుంతలు ఏర్పడి అధ్వాన్నంగా మారిందని, ఈపూరు మార్కెట్ యార్డు నిధులతో వేల్పూరు నుంచి వెలమావారిపాలెంకు తారురోడ్డుకు అనుమతులు మజూరైనట్లు చెప్పడమే కానీ పనులు ప్రారంభం కాలేదని, పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సీఎస్‌ను కోరినట్లు తెలిపారు. గ్రామంలో కొంతమందికి అన్ని అర్హతలు ఉన్నా ఫించన్లు, ఈబీసీ నేస్తం రావడం లేదని, పలుమార్లు దరఖాస్తులు చేసుకొన్నప్పటికీ అధికారులు తిరస్కరిస్తున్నారని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని సీఎస్‌ను కోరినట్లు ఆయన తెలిపారు.

వివాహ వేడుకల్లో 'ముత్తుముల'

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు పట్టణంలోని నరసింహస్వామి గుడి కొండపైన వలసాని శ్రీనివాసులు కుమారుడు వెంకట సాయి, వెంకట శ్వేతాలకు జరిగిన వివాహ కార్యక్రమానికి గిద్దలూరు టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వివాహ కార్యక్రమంలో వారితో పాటు పలువురు టిడిపి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని సీతారాంపురం గ్రామ పంచాయతీ నందు ఎస్సీ కాలనీలో గురువారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామపార్టీ అధ్యక్షుడు సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన ఇదేం ఖర్మ అనే ప్రోగ్రాంని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సానికొమ్ము తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలన అంతం కావాలంటే ప్రజల్లో చైతన్యం తిరుగుబాటు రావాలని ఆయన అన్నారు. అలానే రాష్ట్రానికి పట్టిన కర్మను వదిలించుకునేందుకు ప్రజల సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. అలానే వైసీపీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను పెంచిన ధరలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కందుల వెంకట సుబ్బారెడ్డి, బ్రహ్మంగౌడ్, గాయం రామిరెడ్డి, కోటపాటి శేషయ్య,చీకటి వెంకటసుబ్బయ్య, కనకరాజు, పఠాన్,కాసింపీరా,పాపబత్తిని కాశయ్య,షేక్ జిలాని,మల్లి బోయిన పెద్దన్న తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనం

- రాష్ట్రానికి జగన్ శని పట్టింది.. విముక్తి కలిగిద్దాం
- మీ అండ ఉంటే జగన్‌ను బంగాళాఖాతంలో కలిపేస్తా
- చంద్రబాబు

విశాలాంధ్ర-పొన్నూరు : వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వ్యవస్థలు నిర్వీర్యం చేశారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీ చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు నాయుడు చేపట్టిన రోడ్ షో కార్యక్రమం గురువారం మధ్యాహ్నం పొన్నూరు నియోజకవర్గం పరిధిలోని పెదకాకాని వై జంక్షన్ నుంచి ప్రారంభమై బుడంపాడు, నారాకోడూరు, చేబ్రోలు, మంచాల, వెల్లలూరు, బ్రాహ్మణ కోడూరు, మునిపల్లె, పచ్చలతాడిపర్రు మీదుగా పొన్నూరు పట్టణానికి పాదయాత్ర చేరుకుంది. స్థానిక ఎన్టీరంగా విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో మహిళలు బయటకు రావాలంటేనే భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను పొన్నూరుకి రావటం కొత్త ఏమీ కాదని పొన్నూరు ప్రాంతంలో 30 ఏళ్లుగా ధూళిపాళ్ల కుటుంబం సుపరిపాలనను అందించారని ఆయన కొనియాడారు. ప్రస్తుతం అన్ని నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. కరెంటు, డీజిల్ ధరలు పెరగడంతో పాటు చెత్త మీద పన్ను వేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. పది రూపాయలు ఇచ్చి వేలాది రూపాయలు దోపిడీ చేస్తున్న ప్రభుత్వం జగన్ ప్రభుత్వమని అన్నారు. రాష్ట్రానికి జగన్ శని పట్టిందని రాష్ట్రం సర్వనాశనం అవుతుందని ప్రస్తుతం కోలుకోలేని పరిస్థితిలో ఉన్నదని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉన్నదని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తాను పాదయాత్ర చేస్తూ ఉంటే తనపై దాడి చేస్తున్న వారిని పది మందిని కంట్రోల్ చేయలేని పోలీసులు బందిపోట్లను ఎలా పట్టుకుంటారని ఏ విధంగా ప్రజలకు న్యాయం చేస్తారని విమర్శించారు. రాబోయేది తమ ప్రభుత్వమేనని ఎవరిని వదిలేది లేదని ఆయన హెచ్చరించారు. అమూల్ సంస్థకు ఆస్తులు కట్టబెట్టి రైతులు రూపాయి రూపాయి కూడ పెట్టుకున్న సంగం డెయిరీని నిర్వీర్యం చేసేందుకు జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న కుయత్నాలను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. జగన్‌మోహన్ రెడ్డికి లక్ష మంది పోలీసులు అండగా ఉంటే తనకు ఐదు కోట్ల మంది ప్రజలు అండ ఉన్నారని అన్నారు. వారు తనకు ఉన్నంతకాలం జగన్‌మోహన్ రెడ్డి తనపై ఎన్ని కేసులు పెట్టినా ఏమి చేయలేదని అన్నారు. బీసీలకు న్యాయం చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని వారి డీఎన్ఏలో టీడీపీ మాత్రమే ఉంటుందన్నారు. బీసీలకు జగన్‌మోహన్ రెడ్డి చేసింది ఏమీ లేదని ఆయన పేర్కొన్నారు. బీసీ నాయకులు సైతం ఇదేం ఖర్మ రా బాబు అని వైసీపీ చేపట్టిన బీసీ సభ నుంచి బయటికి వచ్చేసారని, బీసీలు ఎల్లప్పుడూ తమ పార్టీతోనే ఉంటారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రానున్న కాలంలో మీ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని, సైకో జగన్‌కు రాత్రికి నిద్ర రాదని ఆయన అన్నారు. అన్నా క్యాంటీన్లు ఏమి చేశాయని వాటిని ఎత్తేసావ్ అని ఆయన నిలదీశారు. తాను పెట్టిన సంక్రాంతి కానుక, విదేశీ విద్య, రంజాన్ తోఫా, షాదీ ముబారక్, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ పథకాలను ఎత్తేసిన ఘనత జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. బటన్ నొక్కి అన్ని పథకాలు చేస్తున్నానన్న జగన్ ప్రజలకు చేసిందేమీ లేదని, సాయంత్రం బటన్ నొక్కి అన్ని కమిషన్లు కొట్టేస్తున్నారని దీన్ని ఊరుకునేది లేదని తాను అధికారంలోకి రాగానే అన్ని కక్కిస్తానని ఆయన హెచ్చరించారు. పొన్నూరు శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య మట్టి, ఇసుక, వ్యాపారులు, ఉద్యోగులు వద్ద కమిషన్లు తీసుకొని పట్టణ ప్రజలకు మోసం చేస్తున్నారని, కిలారి చిట్టా తమ దగ్గర ఉన్నదని వదిలేది లేదని ఆయన హెచ్చరించారు. సభకు అధ్యక్షత వహించిన స్థానిక మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ సిద్ధాంతపరంగా రాజీలేని పోరాటం సాగిస్తానన్నారు. ఏళ్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్న తమకు మీరు ఇచ్చిన అండ మర్చిపోలేనిది అన్నారు. రేషన్ మైనింగ్ డబ్బు ఉంటేనే ఇక్కడ పనులు జరిగే పరిస్థితి ఉందని దాన్ని ఎదుర్కొంటామని ఆయన హెచ్చరించారు.

పీసీసీ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం జయప్రదం చేయండి

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకరరెడ్డి

విశాలాంధ్ర-ఒంగోలు : కాంగ్రెస్ పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షులు,మాజీ ఎ మ్మెల్సీ గిడుగు రుద్రరాజు మరియు నూతన రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు గా రేపు విజయవాడలో ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ఆ కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని డీసీసీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర రెడ్డి పార్టీ శ్రేణులను కోరారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్తగా విద్యార్థి రాజకీయాల నుండి పార్టీలో చేరి ఇప్పుడు రాష్ట్ర అధ్యక్షులుగా నియమించబడటం అనేది ఒక్క కాంగ్రెస్ పార్టీలోనే జరుగుతుందని పార్టీలో కష్టపడి పనిచేస్తే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. నూతనంగా నియమింపబడ్డ రాష్ట్ర కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. రేపు 9 వ తేదీన జరుగు ప్రమాణ స్వీకారోత్సవాన్ని జిల్లా నుండి పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

చలమలవారి వివాహ వేడుకలో ముత్తుముల

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని ఖాజీపురం గ్రామంలో చలమల సుబ్బమ్మ కుమారుడు హర్షవర్ధన్‌రెడ్డి, జ్యేష్టలకు జరిగిన వివాహ కార్యక్రమానికి గిద్దలూరు టిడిపి ఇంచార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల టీడీపీ మాజీ అధ్యక్షులు, ఎంపీటీసీ పూనూరు భూపాల్‌రెడ్డి, పూనూరు జగన్మోహన్‌రెడ్డి, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

మూడో రోజుకు శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక శిక్షణా తరగతులు గురువారం నాటికి మూడో రోజుకు చేరాయి. ఈ శిక్షణ తరగతులలో ముఖ్య అతిథిగా పాల్గొని ఎంపీడీవో డిఎస్‌వి ప్రసాద్ మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి సంబంధించి ఆర్థిక ప్రణాళికను తయారు చేసుకోవాలని సూచించారు. గ్రామస్థాయిలో ఉండే సచివాలయ ఇతర రంగాల సిబ్బంది పూర్తి సమాచారం జిపి డిపి ప్రణాళికలో పొందుపరచాలని ఆయన కోరారు. ఈ శిక్షణ తరగతుల్లో మంగమూరు హై స్కూల్ ఉపాధ్యాయురాలు యోగ ట్రైనర్ స్వర్ణశ్రీ ధ్యానము యోగాసనాలు గురించి వివరించి చేయించారు. ఈ శిక్షణ తరగతులలో ఎంపీపీ బి విజయ మెడికల్ ఆఫీసర్ నాగరాజు వ్యవసాయ అధికారి పావని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆదిలక్ష్మి యోగ ట్రైనర్స్ సుకన్య పాల్గొనగా రిసోర్స్ పర్సన్స్‌గా ఎస్ పద్మనాభం ఎన్ నెహ్రూ డి వెంకట్రావు వ్యవహరించారు.

మాలదారులకు అన్నదానం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : స్థానిక త్రిపురాంతక స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న అయ్యప్ప భవాని శివ వెంకటేశ్వర వెంకయ్య మాలలు ధరించిన స్వాములకు స్థానిక ఎస్సై బి శ్రీకాంత్ ఆధ్వర్యంలో గురువారం అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమం అక్టోబర్ 31వ తేదీ నుండి ప్రారంభించి 41వ రోజు మాల ముగింపు వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించటం జరుగుతుంది. దాతల సహకారంతో గత 21 సంవత్సరాల నుండి గురు స్వామి కొత్తపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

నేడు బాపట్లకు చంద్రబాబు రాక

- విస్తృత ఏర్పాట్లు చేసిన నరేంద్రవర్మ
- బాబు ప్రసంగంపై సర్వత్ర ఉత్కంఠ

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : టిడిపి అధినేత చంద్రబాబు నేడు బాపట్లలో పర్యటించ నున్నారు. వైసీపీ పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్య మైందని, నిత్యావసర ధరలు పెరిగిపోయి సామాన్యులు బతకడమే కష్టంగా మారిందని ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి పేరుతో భారీ బహిరంగ సభలో ప్రసంగించ నున్నారు. పొన్నూరు నుండి మధ్యాహ్నం రోడ్‌షోలో బయలు దేరి బాపట్ల మండలం చుండూరుపల్లి, ఈతేరు, అప్పికట్ల మీదగా పట్టణంలోకి చేరుకుంటారు. చంద్రబాబు పాల్గొనే బహిరంగ సభను విజయవంతం చేసేందుకు టీడీపీ ఇంచార్జీ నేతృత్వంలో నేతలు ప్రణాళిక ప్రకారం జనసమీకరణ చేశారు. బాపట్లలో మూడు దశబ్దాలుగా టీడీపీ ప్రతిపక్ష పాత్రకే పరిమితం అవటంతో చంద్రబాబు ప్రసంగం ఏ స్థాయిలో ఉంటుందో అని రాజకీయ వర్గాల్లో ఆసక్తి మొదలైంది. జిల్లాలో టీడీసీ క్లీన్‌స్వీప్ చేయాలంటే జిల్లా కేంద్రంలో ఖచ్చితంగా విజయం సాధించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపధ్యంలో స్థానిక ఎమ్మెల్యేపై పలు అవినీతి ఆరోపణలు ఇటీవల వస్తున్న నేపధ్యంలో ఆ దిశగా చంద్రబాబు ప్రసంగం ఉండబోతుందని విస్వసనీయ సమాచారం. పార్టీ కేడర్ మొత్తం ఆసక్తిగా చంద్రబాబు రాక కోసం ఎదురుచూస్తున్నారు. మరోవైపు పోలీసులు బహిరంగ సభ, రోడ్‌షోకు ఎలాంటి అవాంతరాలు లేకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బహిరంగ సభ అనంతరం చంద్రబాబు బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో బస చేయనున్నారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక శిక్షణ ప్రారంభం

విశాలాంధ్ర-దుర్గి : పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక ప్రకారం సెక్రట రీలు పనులు చేపట్టాలని ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్ అన్నారు. మండల ప్రజా పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం 2023-24 ఆర్థిక సంవత్సరమునకు గ్రామ స్థాయి పంచాయతీ రాజ్ అభివృద్ధి ప్రణాళికలు తయారీలో భాగంగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై కార్యదర్శులకు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, డ్వాక్రా మహిళలకు ఏర్పాటు చేసిన ఐదు రోజుల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీపీ మొదటి రోజు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలం నుంచి ఐదుగురు గ్రేడ్-5 సెక్రటరీలు నర్సరావుపేటలో శిక్షణ పొంది సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ ఇచ్చారు. సాయి మణికంఠ, సత్యనారాయణ, దుర్గారావు, మున్నీరులు ముటుకూరు, కంచరగుంట్ల, నెహ్రూనగర్ పంచాయతీ పరిధిలోని సెక్రటరీ, సర్పంచ్, ఎంపీటీసీ, సచివాలయ సిబ్బందికి, మండలస్థాయి అధికారులకు పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, సుస్థిర అభివృద్ధిపై శిక్షణ ఇచ్చారు. గ్రామ పంచాయతీకీ ఉన్న ఆదాయాన్ని బట్టి నిష్పత్తి ప్రకారం అభివృద్ధి పనులకు ఉయోగించుకోవాలని సూచించారు. ఎంపీడీవో జీఎల్ఎన్ గుప్తా, ఎపీఓ చిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా పోలేరమ్మ తిరునాళ్ల

విశాలాంధ్ర- రెంటచింతల : మండలం లోని మంచికల్లులో గురు వారం పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ల ఘనంగా జరి గింది. గత నెల 27 నుంచి ఉత్సవాలను ఆరంభించారు. ప్రతి రోజు వరుసగా శక్తిని నిలుపుట, శక్తిని సాగనంపుట, బియ్యం కోల, పుట్ట బంగారం, శక్తుల యాగం, జలబిందెలు వేడుకలు ఏర్పాటు చేశారు. గురువారం శిడిమాను ఊరేగింపు సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, మొక్కులు భక్తులు తీర్చుకున్నారు. ఉత్సవాల సందర్భంగా పలు సాంఘిక నాటకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆలయ కమిటీ చేపట్టింది. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్తు తోరణాలతో తీర్చిదిద్దారు. మాచర్ల వైసీపీ నేత పిన్నెల్లి వెంకట రామిరెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. శిడిమాను ఊరేగింపు సందర్భంగా ఎస్సై సమీర్ ఖాషా ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. శుక్రవారం కుంతము బండ్ల ఊరేగింపు, శనివారం దీవెన బండారుతో ఉత్సవాలు ముగిస్తారు.

రాష్ట్రాన్ని డ్రగ్ మాఫియా రాష్ట్రంగా మార్చారు..

- తెలుగు యువత అధ్యక్షులు ముత్తన శ్రీనివాసరావు

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్రాన్ని డ్రగ్ మాఫియా రాష్ట్రంగా మార్చారని తెలుగు యువత ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు ముత్తన శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా కు వ్యతిరేకంగా ఒంగోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు యువత మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువతఅధ్యక్షులు ముత్తిన శ్రీనివాసరావు తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు పూసపాటి జాలిరెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి కాట్రగడ్డ అనిల్, ఎం స్వరూప్, మీడియా కోఆర్డినేటర్ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ పి బాలు, పార్లమెంట్ సెక్రటరీ కే అశోక్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పి చంద్ర పార్లమెంట్ మీడియాకోఆర్డినేటర్ జి శేఖర్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ పి ఉమర్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర - నిజాంపట్నం : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని వైసీపీ నాయకులు మోపిదేవి హరినాథ్ బాబు, జెడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు. మండలంలోని పల్లపట్ల గ్రామంలో నూతనంగా నిర్మించనున్న వైఎస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్ నూతన భవనం నిర్మాణానికి గురువారం వారు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృధే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని అందుకు గాను గ్రామాల్లో మౌలిక సదుపా యాలు కల్పనకు కృషి చేస్తూ నిధులు మంజూరు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగుల వెంకట రత్న ప్రసాద్, కూచినపూడి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పందర బోయిన బసవపున్నరావు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

- పిలుపునిచ్చిన వేగేశన నరేంద్రవర్మ

విశాలాంధ్ర - బాపట్ల : నేడు బాపట్లలో చంద్రబాబు పర్యటనను విజయ వంతం చేయాలని పార్టీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ పిలుపు నిచ్చారు. జిల్లా పార్టీ కార్యాలయంలో వర్మ విలేకర్లతో మాట్లాడారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి పేరుతో వైసీపీ పాలన వైఫల్యాలపై తెలుగుదేశం పార్టీ నిరసన రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిందన్నారు. దీనిలో భాగంగా నేడు బాపట్ల పట్టణంలో చీలు రోడ్డు నుండి భారీ ర్యాలీలో అంబేద్కర్ సర్కిల్ వద్ద జరిగే బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడతారన్నారు. పర్యటనను విజయవంతం చేసేందుకు ఆహ్వాన కమిటీ, నిర్వహణ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు చెప్పారు.